క్లుప్తంగా

పార్టీ కోసం పనిచేయాలి



కేటీఆర్‌తో మండల నాయకులు

నవాబుపేట: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రాష్ట్ర నాయకుడు కార్తిక్‌రెడ్డి సమక్షంలో మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మండల నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఎప్పుడు ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టంగట్టేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి సైతం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, విజయ్‌కుమార్, మాణిక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పంటల నమోదు



రైతుల పంటల వివరాలు నమోదు చేస్తున్న మాణిక్యశ్రీ

దుద్యాల్: మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో శుక్రవారం ఏఈవో మాణిక్యశ్రీ రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు ప్రతిఒక్కరూ సాగు చేసే పంటల వివరాలను తెలియజేయాలన్నారు. పాసుపుస్తకాల ఆధారంగా సర్వే నంబర్‌తో వివరాలను నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. రైతు భరోస నిధులు రైతుల ఖాతాలో జమ చేసేందుకే పంట నమోదు ప్రక్రియ ప్రారంభించినట్లు కొందరు రైతులు పేర్కొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



సమ్మెలో మహిళా ఉద్యోగులు

అనంతగిరి: విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్ఏలు సమ్మె కొనసాగిస్తున్నారు. శుక్రవారం 29వ రోజుకు చేరుకుంది. వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయం ముందు చేపడుతున్న సమ్మెలో భాగంగా కేజీబీవీ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి సావిత్రిబాయి పూలే వేషాధారణలో కూర్చున్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గాంగ్యానాయక్ డిమాండ్ చేశారు.

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి



చెక్కు అందిస్తున్న నాయకులు

కుల్కచర్ల: బడుగుబలహీనవర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో లబ్ధిదారులు బండారు శ్రీశైలమ్మకు మంజూరైన రూ. 29,500లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన చికిత్స చేయించుకునేందుకు సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, సత్యకుమార్, చారి, కిషన్ నాయక్, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో విజయమే లక్ష్యం



మాట్లాడుతున్న వివేకానంద రెడ్డి, శ్రీధర్ రెడ్డి

కుల్కచర్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ నేతలు వివేకానంద రెడ్డి, శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిస్వార్థకంగా పనిచేసే కార్యకర్తలు బీజేపీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు బంధయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మైపాల్, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రామాంజనేయులు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



తాండూరు టౌన్: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బీసీ నేత రాజ్‌కుమార్



పూడూరు: కడుమూరులో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



దుద్యాల్: మహిళా టీచర్‌ను సన్మానిస్తున్న ఎంఈవో విజయరామా రావ్

'సావిత్రిబాయి' అందరికీ ఆదర్శం

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ప్రభుత్వ, ప్రైయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి, విగ్రహానికి పలువురు రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు, రాజకీయ నేతలు మహిళా ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. సావిత్రిబాయిపూలే ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు.



బంట్వారం: కోట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



పరిగి: నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయనులు



మోమిన్‌పేట: ఏన్కతల ఉన్నత పాఠశాలలో సన్మాన వేడుక



కొడంగల్‌లో తహసీల్దార్ విజయ్ కుమార్, కడా అధికారి వెంకట్‌రెడ్డి



దౌల్తాబాద్: కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి తదితరులు



నవాబుపేట: మహిళా ఉపాధ్యాయినులను సన్మానించిన హెచ్ఎం మంజుల తదితరులు



ధారూరు: నాగసమందర్‌లో మహిళా టీచర్లకు సన్మానం



యాలాల: మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్టీయూ నేతలు



కుల్కచర్ల: చౌడాపూర్‌లో తహసీల్దార్ కార్యాలయం వద్ద...



బొంరాస్‌పేట: రేగడిమైలారంలో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



తాండూరు రూరల్: జినుగుర్తి పాఠశాల్లో మహిళ ఉపాధ్యాయులకు సన్మానం



మర్పల్లి: కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో సన్మానిస్తున్న ఎంఈఓ అంజిలయ్య



అనంతగిరి: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయిలు, తదితరులు

పీఆర్టీయూ కేలండర్ ఆవిష్కరణ



దుద్యాల్: కేలండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

దుద్యాల్: పీఆర్టీయూ నూతన సంవత్సర కేలండర్‌ను శుక్రవారం నాయకులు, ఎంఈవో విజయరామారావ్ మండల విద్యావనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ సంఘం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, చందర్, ప్రవీణ్, నిరంజన్ రెడ్డి, వేణు గోపాల్, స్వాతి, మాధవి, సాలిబాయ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

పూడూరు: ప్రతిఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని సామాజిక కార్యకర్త మొగ్రి చిన్న బందయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని మిట్టకంకల్ గ్రామంలో కేలండర్ ఆవిష్కరించి ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామంలోనే కాకుండా కడుమూరు గ్రామంలోని పాఠశాలలో విద్యావలంటీర్‌ను నియమించి ప్రతి నెల వేతనం అందిస్తున్నారన్నారు.



పూడూరు: కేలండర్ ఆవిష్కరిస్తున్న చిన్న బందయ్య

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

మొయినాబాద్‌రూరల్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డి అన్నారు. అజీజ్‌నగర్ సమీపంలోని ఏఎం క్రికెట్ స్టేడియంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పీజేఆర్ 14 మెమోరియల్ మండల స్థాయి క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వాహకుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై మరింత పట్టు సాధించాలన్నారు. అనంతరం ఈ టోర్నీలో విజేత జట్టు ఎంఎంఆర్, రన్నరప్ అజీజ్‌నగర్ ఎస్సీ కాలనీ మాణిక్యం జట్టుకు షీల్డ్, నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, రాములు, అద్వానీ, చెన్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న లైట్లు

పట్టించుకోని అధికారులు

తాండూరు రూరల్: మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ కరన్‌కోట్ గ్రామంలో పట్టపగలే విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయి. ఈ విషయాన్ని పట్టించుకునే విద్యుత్ అధికారులు కరువయ్యారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోని హైమాక్స్ లైట్లు పట్టపగలు వెలుగుతున్నా తమకేమి సంబంధం లేనట్లు కొందరు వ్యవహరిస్తున్నారు. గతంలో అనేక సార్లు హైమాక్స్ లైట్లు పట్టపగలు వెలుగుతున్నాయని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పట్టించుకొని విద్యుత్‌ను ఆదా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కరన్‌కోట్‌లో వెలుగుతున్న హైమాక్స్ లైట్లు

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

- నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి
- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

దౌల్తాబాద్: కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఆయన మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 96 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడా అధికారి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు వీరన్న, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, ఎంపీటీసీ మంజుల, పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

బాల్యంలో వివాహం వద్దు

విద్యార్థినులకు అవగాహన కల్పించిన పోలీసులు, సఖి కేంద్రం సభ్యులు



పుస్తకాలు అందజేస్తున్న సఖీ కేంద్రం సభ్యులు, ఆనంద్‌గౌడ్

ధారూరు: బాల్యంలో వివాహం చేయొద్దని, పెళ్లి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని వికారాబాద్ సఖీ కేంద్రం సభ్యులు, ధారూరు పోలీసులు విద్యార్థినులకు హితబోధ చేశారు. ధారూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహ వయస్సు వచ్చాకే పెళ్లిళ్లు చేసుకోవాలని, ఎవరైనా బాల్యంలో వివాహం చేస్తున్నారని తెలిస్తే 100, 1098 నంబర్లతో పాటు స్థానిక పోలీసులకు సమాచారం చేరవేయాలని వారు సూచించారు. ఎక్కడో ఓ చోట మానవ అక్రమ రవాణా జరుగుతుందని, దాన్ని నివారించడానికి అందరూ కృషి చేయాలన్నారు. యువతులు స్కూటీ, ఇతర ద్విచక్ర వాహనాలు నడిపితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం శ్రీదేవి, హెచ్‌సీ ఆనంద్‌గౌడ్, సఖీ కేంద్రం సభ్యులు అలీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్యానాయక్

పరిగి: విద్యార్థి, ఉపాధ్యాయ సమస్యలపై గిరిజన ఉపాధ్యాయ సంఘం నిరంతర పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్యానాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో పరిగి మండల గిరిజన ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా విస్లావత్ రఘు, ప్రధాన కార్యదర్శిగా హరిచందర్, గౌరవ అధ్యక్షుడిగా నీల్‌గింగ్, కోశాధికారిగా హన్మంతు, ఉపాధ్యక్షుడిగా రమేశ్, మహిళా ఉపాధ్యక్షురాలుగా సంగీ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తిమ్యానాయక్ మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, హరిలాల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గంతో జిల్లా కార్యవర్గ సభ్యులు

ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి



ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలిస్తున్న కమిషనర్ విక్రంసింహారెడ్డి

తాండూరు: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ పరిధిలో 1వ నంబర్ వార్డులోని మల్‌రెడ్డిపల్లి ప్రాంతంలో మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కమిషనర్ పరిశీలించి వారితోపాటు కమిషనర్ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 12,872 దరఖాస్తులు అందాయన్నారు. అర్హులను గుర్తించేందుకు సర్వే చేపడుతునట్లు చెప్పారు. త్వరలో ఈ సర్వేను పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామన్నారు.

పరిగిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి: పరిగి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యాబాజిగూడ, నస్కల్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో అన్ని రకాల వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లోని ప్రతీ వాడలో ఇప్పటికే సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వంలో సీసీ రోడ్లు లేక గ్రామాల్లోని ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇప్పటికే రెండు దఫాలుగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, దండుఅశోక్, చిన్న నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్

నిధులు మంజూరు..

పరిగి నుంచి షాద్‌నగర్, వికారాబాద్‌కు రహదార్ల విస్తరణకు రూ. 340 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి నుంచి నస్కల్ మీదుగా వికారాబాద్ వరకు నాలుగు లైన్ల విస్తరణకు రూ.120 కోట్లు, పరిగి నుంచి షాద్‌నగర్ వరకు రూ.120 ట్లు, గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డుకు రూ.100 కోట్లు ప్రభుత్వం కేటాయించినట్టు తెలిపారు. త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం అవుతాయన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

తాండూరు: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో బీఎంఆర్ కప్ టోర్నమెంట్‌ను ఈ నెల 8వ తేదీ నుంచి 11వరకు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. కొన్నేళ్లుగా రాజకీయ పార్టీ నేతలంతా క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నారన్నారని, ఎమ్మెల్యే బీఎంఆర్ మాత్రం గ్రామీణ క్రీడలను పోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు పిజికల్ డైరెక్టర్లు గోపాల్ 9951197417, అనంతయ్య 9701586893లను సంప్రదించాలని సూచించారు.

◆ ఘనంగా అయ్యప్ప స్వామి కలశ పూజ

దుద్యాల్: మండలంలోని హస్నాబాద్ గ్రామంలో అయ్యప్ప స్వామి కలశం పూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గువ్వ హరీశ్ అయ్యప్ప స్వామి ఇంట్లో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, అష్టోతర నామాలు పఠించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

◆ సీసీరోడ్డు పనులు

తాండూరు రూరల్: చెన్గేస్‌పూర్ అనుబంధ గ్రామం కోనాపూర్‌లో శుక్రవారం సీసీరోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని బొనమ్మ దేవాలయం నుంచి రంగంపల్లి వెంకటేశ్ ఇంటి వరకు ఎస్ఆర్ఈజీఎస్ కింద పనులు చేపట్టారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోనాపూర్‌ను అభివృద్ధి చేస్తామని వెంకటేశ్, రాజుగౌడ్, వెంకటయ్యలు తెలిపారు.

◆ దాడి చేయడం సమంజసం కాదు

అనంతగిరి: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాములుపై అయ్యప్ప స్వాముల ముసుగులో దాడులు చేయడం సమంజసం కాదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం తెలిపారు. వెంటనే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాములు, మోయిస్‌కాన్, బాబురావు, పవన్, బసప్ప, శంకర్, ముత్తప్ప తదితరులు పాల్గొన్నారు.

◆ సబితారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

అనంతగిరి: వికారాబాద్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డిని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, మాజీఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు గయాజ్, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఫౌండేషన్‌కు సాయం

తాండూరు టౌన్: వికారాబాద్ జిల్లా ధన్నారంలోని యజ్ఞ ఫౌండేషన్‌కు తాండూరుకు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు గాజుల బస్వరాజ్ ఆర్థికసాయం అందజేశారు. శుక్రవారం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ, కోఆర్డినేటర్ రామకృష్ణకు రూ.25వేల చెక్కు అందజేశారు.

◆ ఘనంగా ఊరడమ్మ బోనాలు

దుద్యాల్: నాజుఖాన్‌పల్లి గ్రామంలో ఊరడమ్మ బోనాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా గ్రామంలో ఉదయం నుంచి సందడి నెలకొంది. సాయంత్రం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



బోనాల ఊరేగింపులో ఆలయం వద్ద భక్తులు